1st Happy Work Anniversary. Year

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

Good for Health　Best for Readers　THE POWER OF RK PEN


సంపుటి : 2　సంచిక : 48　ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్　సోమవారం 3 ఫిబ్రవరి 2025　పేజీలు 8　: వెల 5/-　ఒంగోలు

VOLUME : 02　ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE　Monday 2 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

# బీజేపీని గెలిపించాలి

## బీజేపీ గెలుపు కోసం హస్తినలో సీఎం చంద్రబాబు ప్రచారం

## ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపు



**ఢిల్లీ/అమరావతి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.
చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళ్ళు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ఇతర పార్లమెంట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. - మిగతా3లో



# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

- శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ
- ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదు
- ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉంది
- పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం
- సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి?

**విశాఖపట్నం**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్.. రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదని ఆయన విమర్శించారు. ఆదివారం విశాఖపట్నంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలోనే కాదు.. కేంద్రంలో సైతం కూటమి ప్రభుత్వమే కొలువు తీరిందని.. కానీ నిధులు కేటాయింపులో ఏపీకి మాత్రం అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం - మిగతా3లో

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు



- ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న కర్నూలుకు హైకోర్టు జడ్జిల బృందం
- బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు

**నంద్యాల**

కూటమి ప్రభుత్వం త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నారని అన్నారు. - మిగతా3లో

# మావోయిస్టుల కుట్ర భగ్నం

- 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది.
- ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తింపు
- సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐఈడీ ధ్వంసం




# గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

- గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని
- మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలి
- అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరిక
- కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి



# ఢిల్లీలో బీజేపీదే అధికారం

- ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం..
- మార్చి 8న మహిళల ఖాతాల్లో..
- ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తాం
- బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదు
- ఏ ఒక్క మురికివాడను కూల్చం.. మోదీ భరోసా
- ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ

## మేం వాళ్లకే భయపడలేదు...

# ఈ పెద్దిరెడ్డి ఎంత!

- నువ్వు అడవి దొంగ.. పెద్దిరెడ్డి బండారం బయటపెట్టిన నాగబాబు
- పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ
- హాజరైన నాగబాబు
- పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడు
- పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు



**చిత్తూరు**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై జనసేన అగ్రనేత నాగబాబు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని ఆరోపించారు.అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని విమర్శించారు. అసెంబ్లీకి రాని పెద్దిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సోమల దగ్గర ఆదివారం "జనంలోకి జనసేన" పేరిట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో నాగబాబు పాల్గొని వైసీపీ, పెద్దిరెడ్డిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది. - మిగతా3లో




## మధ్యతరగతి ప్రజల

# విన్నపాలను విన్నాం

- బ్యూరోక్రాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మలా సీతారామన్
- ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారు
- ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారు
- ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదు
- నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది

# మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!

-మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లోపు వైసీపీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ అందరూ పెద్దిరెడ్డికి భయపడతారు... మీరు కూడా జాగ్రత్త అని కొందరు చెప్పారని నాగబాబు వెల్లడించారు. అయితే... పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా తాము భయపడబోమని చెప్పానని తెలిపారు. "పెద్దిరెడ్డికే కాదు... వాళ్ల నాయకుడు జగన్ కు, జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు... ఇతనెంత! మేం న్యాయంగా, ధర్మంగా ముందుకెళ్లే పవన్ కల్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నాం... మాకు పెద్దిరెడ్డి కాదు కదా... సుబ్బారెడ్డి, మరో పిచ్చిరెడ్డి వచ్చినా భయపడేది లేదు" అని నాగబాబు స్పష్టం చేశారు.



పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడని, తను దోచుకున్న భూముల రికార్డులు లేకుండా మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం చేయించాడని ఆరోపించారు. తగలబడిన ఫైళ్లలో చాలావరకు 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పత్రాలేనని సీఐడీ అధికారులు నిర్ధారించారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో, తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరని నాగబాబు హెచ్చరించారు. శాసనసభ చుట్టుపక్కలకు రావడానికి కూడా వైసీపీ నేతలకు ధైర్యం సరిపోవడంలేదని నాగబాబు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడంలేదని వైసీపీ నేతలు అంటున్నారని, సభకు వస్తే కదా మైక్ ఇచ్చేది లేనిదీ తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి గొంతుక వినిపించాలని ఈ సందర్భంగా జగన్ రెడ్డికి కూడా చెబుతున్నానని అన్నారు.

**పెద్దిరెడ్డి వారిని బెదిరించారు..**

"పెద్దిరెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి. జగన్ రెడ్డితో పాటు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి. పెద్దిరెడ్డికి ఇక్కడెవరూ భయపడటం లేదు. పెద్దిరెడ్డి అన్యాయాలు, అక్రమాలు అన్నీఇన్నీ కావు. భూకబ్జాలు చేసి మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్లను దగ్ధం చేయించారు. తిరుపతిలో చెరువులను ఆక్రమించారు. పాలను తక్కువ ధరకే విక్రయించాలని పాడి రైతులను బెదిరించారు. అటవీశాఖ భూములను ఆక్రమించి ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయించారు. వైసీపీలో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదలం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ప్రజా సంక్షేమంపైనే దృష్టి పెట్టాం. కాస్త సమయం ఇచ్చి వైసీపీ మాజీ మంత్రుల భరతం పడతాం. వైసీపీ నేతలు పగటికలలు కంటున్నారు. వైసీపీ ఖాళీ అవుతోంది..విజయసాయిరెడ్డి పార్టీ వదిలి వెళ్లిపోయాడు. వచ్చే ఎన్నికల్లోపు ఏ ఒక్కరూ వైసీపీలో ఉండే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకముందే ఏమీ చేయలేదంటూ వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం. పెన్షన్లను ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చాం. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా చేశాం. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. కర్నూలులో హైకోర్టు బెంజ్ ఏర్పాటు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. వైసీపీ నేతలకు కళ్లు కనిపించడం లేదా..? ఏడునెలల్లో మేము చేసిన అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా" అని నాగబాబు ప్రశ్నించారు.

"ఈ పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమ ఆస్తులను కూడబెట్టాడు. అన్నిటికన్నా సిగ్గు పడాల్సిన విషయం ఏంటంటే... ఓటర్లు ఓట్లు వేసి గెలిపిస్తే అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ ప్రజల తరపున నీ గొంతు వినిపించడానికి ధైర్యం చాలని నీకు ఎమ్మెల్యే పదవి దండగ. నీకే కాదు... జగన్ తో కలిపి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి ఉపయోగం ఏముంది? ఎందుకు మీరు శాసనసభకు రాలేకపోతున్నారు?" అంటూ నాగబాబు నిలదీశారు. ఇక, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు చూడాలని హితవు పలికారు. "నోటికొచ్చినట్టు వాగే వైసీపీ సన్నాసులకు చెబుతున్నా... వృద్ధులు, వితంతువుల పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నాం. పెంచిన పెన్షన్లను ప్రతి నెల వాళ్ల ఇళ్ల వద్దేనే ఇస్తున్నాం. దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్లు ఇస్తున్నాం. గత జగన్ ప్రభుత్వం వచ్చిన మొదటి నాలుగు నెలల్లో రూ.250 పెన్షన్ పెంచడం తప్ప వేరే ఏ హామీ అమలు మొదలుపెట్టలేదు" అని నాగబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు తెచ్చుకున్నామని, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.12 వేల కోట్ల నిధులు సంపాదించుకున్నామని వివరించారు. దీపం పథకం ద్వారా 80 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని నాగబాబు తెలిపారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు రూ.361 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం ఫీడర్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని వివరించారు.

ముఖ్యంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు... మరోవైపు 6 వేల పోలీసు ఉద్యోగాల నియామకాలకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని... ఉచిత ఇసుక అందించడం ద్వారా పేదలపై ఆర్థికభారం తొలగించామని నాగబాబు వివరించారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217, జీవో నెం.144 రద్దు చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో దాదాపు 20 ప్రముఖ కంపెనీలు రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, తద్వారా 4 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు.

గతంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.

# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన చెందారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి.. ఆ దిశగా అడుగులు వేశామని ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు. అలాగే నాడు – నేడు కార్యక్రమం కింద ఎన్నో పాఠశాలలను సైతం అభివృద్ధి పరిచామని వివరించారు. కానీ సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి? సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ? అంటూ కూటమి ప్రభుత్వంపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ఏడాదికి రైతు భరోసా, అమ్మకు వందనం లేనట్టే.. మూడు సిలిండర్లకు ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారంటూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన విరుచుకు పడ్డారు. అయితే వైఎస్ జగన్ త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారని స్పష్టం చేశారు. కానీ ఒక నెల అటు, ఇటుగా ఆయన ప్రజల మధ్యకు వస్తారన్నారు. అంతే తప్పా.. అందులో ఇబ్బంది ఏమీ లేదన్నారు. గతంలో తాము కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతు ఇచ్చామని ఈ సందర్భగా ఆయన పేర్కొన్నారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయమని విశాఖపట్నం వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఎందుకు చెప్పలేదంటూ చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స సూటిగా ప్రశ్నించారు. అయితే స్టీల్ ప్లాంట్ కోసం ప్రకటించిన ప్యాకేజీపై తమకు పలు అనుమానాలున్నాయని ముందే చెప్పామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే విజయ సాయి రెడ్డి రాజీనామాపై బొత్స స్పందించారు. వ్యక్తులకు ఆలోచనలు ఉంటాయన్నారు. ఆ ఆలోచన ప్రకారమే వారు చేస్తారని చెప్పారు. ఆ క్రమంలో ఆయన ఆలోచన ప్రకారం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారన్నారు. అందులో తప్పేముందంటూ అధికార పార్టీ నేతలకు ఎదురు ప్రశ్నించారు. తన ఉద్దేశంలో విజయ సాయి రెడ్డి రాజీనామా మీద డిస్కషన్ చేయవలసినంత పెద్ద అంశం అయితే కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఆయనను తాను కించపరచడం లేదన్నారు. అలాగని తాను పొగడడం లేదంటూ బొత్స సత్యనారాయణ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.



# టీడీపీ కేడర్‌లో నిస్తేజం

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కోనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.



## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు..

-మొదటిపేజీ తరువాయి

కర్నూలు దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనుందని తెలిపారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. కాగా.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా అదేశాలు జారీ చేశారు. హైకోర్టుకు కావాల్సిన స్థలం కోసం వసతుల అధ్యయనం చేశారు. అన్ని వసతులు ఉండే స్థలం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు అనంతరం జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. అయితే శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1937 నుంచి సీమ ప్రజల హృదయాల్లో ఉంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా స్వప్నంగానే మిగిలిపోయింది. కర్నూలులో 'హైకోర్టు బెంచ్' ఏర్పాటు చేస్తాం అంటూ 'ప్రజాగళం' సభలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు ప్రారంభించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది.

## అద్భుతం.. అస్సలు ఊహించలేదు..

## బడ్జెట్‌పై మంత్రి కీలక వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ మీద సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యతరగతి వేతన జీవులకు అనుకూలంగా బడ్జెట్ ఉందని, పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గించడం శుభపరిణామమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురవడాన్ని అంతా మెచ్చుకుంటున్నారు. తాజాగా బడ్జెట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు ఏపీ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్. వార్షిక పద్దు అద్భుతమని.. ఇలాంటి బడ్జెట్‌ను అస్సలు ఊహించలేదన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**కేంద్ర సాయం భేష్**

'ఎమ్ఎస్ఎమ్ఈ కోసం బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయం. పరిశ్రమల కోసం ప్రోత్సాహకాలు ఇచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు. బడ్జెట్‌లోని అంశాలు మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతాయి. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కనబెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం పోలవరాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఓర్వకల్లు, కడప, శ్రీ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి మంచి సహకారం అందుతోంది. రాష్ట్రం అడిగిన అన్ని అంశాలు కేంద్రం నుంచి వస్తున్నాయి. 22 మంది ఎంపీలు ఉన్న గత వైసిపి ప్రభుత్వం ఏం సాధించింది? వాళ్ల హయాంలో విద్యావ్యవస్థకు ఎంతో అన్యాయం జరిగింది. బొత్స హయాంలో విద్యా వ్యవస్థ ఎంత నిర్వీర్యమైందో అందరికీ తెలుసు. వైసిపి హయాంలో మాటలు చెప్పారు తప్ప పనులు కాలేదు' అంటూ సీరియస్ అయ్యారు మంత్రి కొండపల్లి.

## బీజేపీని గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ఎన్నికల ప్రచారం బిజెపికి మద్దతుగా చేయనున్నారు తెలుగువారి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రి ప్రచారం కొనసాగుతుంది

## మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్

**కడప :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిధ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేడు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో –5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాధుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది.



## ప్రజా సమస్యల పై పోరాటంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రత్యేక శైలి

### జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)

ప్రజా సమస్యల పై పోరాటంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రత్యేక శైలితో ముందుకు సాగుతుందని మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ అన్నారు. ఆదివారం షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను షణ్ముఖ వెలుగు (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కనిగిరిలో సైబర్ మోసం

### రిటైర్డ్ ఎంఈఓ నుండి రూ.36 లక్షలు కొట్టేసిన మోసగాళ్ళు
### ఉపాధ్యాయులే టార్గెట్‌గా ఫోన్లు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 2)

పోలీసు శాఖ సైబర్ మోసాల పై నిరంతరం అప్రమత్తం చేస్తుంది. అయినా సైబర్ మోసాలు ఆగడం లేదు. తాజాగా కనిగిరిలో కొద్ది రోజుల క్రితం ఓ రిటైర్డ్ ఎంఈఓ సైబర్ మోసగాళ్ళ బారిన పడి రూ.36 లక్షలు పోగొట్టుకున్నారు. కనిగిరిలో నివాసం ఉండే ఆ రిటైర్డ్ ఎంఈఓ సైబర్ మోసగాళ్ళ బెదిరింపులకు భయపడి లక్షల్లో నగదు పోగొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సైబర్ మోసగాళ్ళు ఆ రిటైర్డ్ ఎంఈఓకు ఫోన్ చేసి మీ భార్య ఐసిడిఎస్‌లో సూపర్ వైజర్‌గా పని చేస్తుందని, మీ కుమారులు ఇద్దరు బెంగుళూరులో ఉన్నారని, వారి ఆధార్ నెంబర్లతో పాటు అన్ని వివరాలను ఆ రిటైర్డ్ ఎంఈఓ కు చెప్పి మీ కుటుంబీకుల పై కేసులు నమోదు అవుతాయని, తాము ఏసిబి నుంచి ఫోన్ చేస్తున్నామని ఆ రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించారు. చాలా జాగ్రత్తగా ఉండే ఆ రిటైర్డ్ ఉద్యోగి అధికారులమని సైబర్ మోసగాళ్ళు ఫోన్ చేయడంతో భయపడిపోయాడు. ఫోన్ చేసిన విషయం ఎవరికి చెప్పినా కేసులు నమోదు కావడం ఖాయమని బెదిరించి ఆయన అకౌంట్ నుండి డబ్బులు వేయించుకున్నారు. సైబర్ మోసగాళ్ళ వేధింపులు మరింత ఎక్కువ కావడంతో తన అకౌంట్‌లోని డబ్బుతో పాటు స్నేహితుల నుండి చేబదులు తీసుకుని వారి అకౌంట్‌కు పంపినట్లు తెలుస్తోంది. సైబర్ మోసగాళ్ళకు మరింత భయపిన ఆ రిటైర్డ్ ఉద్యోగి ఆఖరుకు వారి కుమారులు ఇద్దరిని కూడా అత్యవసరమని రూ.2 లక్షల చొప్పున పంపామని కోరినట్లు సమచారం. చిన్న కుమారుడు రూ.2 లక్షలు పంపగా, పెద్ద కుమారుడికి అనుమానం వచ్చింది. మా నాన్న ఎప్పుడూ డబ్బు అడగడని, ఏదో జరిగిందని గుర్తించిన ఆయన పెద్ద కుమారుడు కనిగిరి వచ్చి తండ్రితో మాట్లాడడంతో ఇది సైబర్ మోసమని గుర్తించాడు. ఫోన్ చేసిన ఆగంతకులకు ఆయన కుమారుడు వార్నింగ్ ఇవ్వడంతో సైబర్ మోసగాళ్లు మిన్నకుండిపోయారు. ఇటీవల కాలంలో ఉపాధ్యాయులకు ఎక్కువగా సైబర్ మోసగాళ్ళ నుంచి ఫోన్లు వస్తున్నాయి. సురేష్ అనే ఉపాధ్యాయునికి తాము సిబిఐ నుంచి ఫోన్ చేస్తున్నామని బెదిరింపు ధోరణిలో మాట్లాడడంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో ఫోన్ కట్ చేశారు. పునుగోడులో పని చేసే ఓ ఉపాధ్యాయుడికి కూడా తాము సిబిఐ డిపార్ట్‌మెంట్ అని హిందీలో మాట్లాడుతూ మీ వివరాలు చెప్పాలని కోరడంతో తనకు హిందీ రాదని, తెలుగులో మాట్లాడాలి అని, మీరెవరు అంటూ గట్టిగా ప్రశ్నించడంతో వారు ఫోన్ పెట్టేశారు. పీసీపల్లి ఎంపిడిఓకు కూడా సైబర్ నేరగాళ్ళు తాము విలేకరులమని, నగదు పంపాలని బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆయన పోలీసులను ఆశ్రయించడంతో (తరువాయి 4లో...)

# ధర తగ్గిన ఎర్ర మిరప



### గత ఏడాదిలో రైతులకు లాభాలు తెచ్చిన మిరప
### నేడు దిగజారిన మిరప ధరలు
### మిర్చి రైతుల ఆశలను దిగజార్చిన మిర్చి రేటు
### మద్దతు ధర ఇవ్వాలని కోరుతున్న రైతులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)

ప్రతి ఏడాది మిర్చి రైతులు నారు నాటే సమయంలోనే ఎన్నో ఆశలను పోగుచేసుకోని పంటలు పండించడం ఆనవాయితీ. గత ఏడాదిలో మిర్చి రైతులకు కొంత లాభాలు తెచ్చిపెట్టిన కానీ ఈ ఏడాది ఎర్రమిరప కాయ రేటు తగ్గటం పై రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు అర కొరా కురుస్తున్న కాని ఉన్న బోర్లలోని నీటిని నమ్ముకోని ఆరుగాలం పంట పండిచిన మిర్చి పంట నష్టాన్ని మిగిలిస్తుందని దిగాలుపడుతున్నారు రైతులు.నియోజకవర్గంలోని మిర్చి పంట పండించిన రైతులు పంట పెట్టబడి పోను గుంటూరు మిర్చి యార్డుకు తరలింపగా మిగులు లాబం ఉండదనే భావనలో రైతులు నిరాశలో పడిపోయారు.

**ధరలు లేక..అప్పులు తీరక పడిపోయిన మిర్చి ధరలు**

**ఆందోళనలో రైతులు :** రెండేళ్ల క్రితం మిర్చి ధర క్వింటా రూ.23 వేలు పలికింది. ఈ ధర చూసి రైతులు అధిక విస్తీర్ణంలో పంట సాగుచేశారు. తెగుళ్ల నుంచి తోటలను కాపాడుకున్నారు. ఇప్పుడు ధర పతనం కావడంతో లబోదిబో మంటున్నారు. మిర్చిని గుంటూరు మార్కెట్ యార్డుకు తీసుకెళ్లితే క్వింటా రూ.13 వేలు మాత్రమే పలికింది. దీంతో నివ్వెరపోయిన రైతులు పంటను వెనక్కి తీసుకొస్తే రవాణా చార్జీలు కూడా దండుగని భావించి ఆవ ధరకే అమ్ముకున్నారు. వ్యాపారులు మిర్చి కొనుగోలు సమయంలో అనేక అభ్యంతరాలు పెడుతున్నారు. సుదూర ప్రాంతం నుంచి వచ్చారు. ఎలాగైన పంటను అమ్ముకుంటారనే భావనతో ధరను ఇష్టం వచ్చినట్లు తగ్గిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. పది క్వింటాళ్ళ మిరప కాయలు కోస్తే అందులో ఆరు క్వింటాళ్ళ తాలు (తెల్లకాయలు) వస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. వాటిని రూ.5 వేల నుంచి రూ.6 వేలకు మించి కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు.

**దిగజారిన మిర్చి ధరలు :** లాభాలు వస్తాయని ఈ ఏడాది పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల, పెద్దారవీడు, మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, బేస్తవారిపేట, గిద్దలూరు, అర్ధవీడు, కంభం, రాచర్ల,కొనకనమిట్ల మండలాల రైతులు 45,813 ఎకరాల్లో మిర్చి పంటను సాగుచేశారు. పంటను కోసి కల్లాల్లో ఆరబెట్టారు. ధర పడిపోయింది. క్వింటా రూ. 12 వేలు నుంచి రూ.13 వేలు పలుకుతుంది. గతంలో వ్యాపారులు రైతుల ఇళ్లకు వచ్చి మిర్చి కొనుగోలు చేసేవారు. ఇప్పుడు రైతులే వారి వద్దకు వెళ్లి అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పెట్టుబడి పెరగడం, ధరలు లేక రైతులు భారీగా నష్టపోతున్నారు.

**గతంలో మిర్చి ధరలు ఇలా :** 2019-20, 2020-21లో మిర్చి ధర సగటున క్వింటాకు రూ.12 వేలు లభించింది. 2021-22లో రూ.13వేలు, 2022-2365 5.20,500, 2023-246 . 202 లభించింది. 2024-25లో రూ.13 వేలకు పతనమైంది. గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు గరిష్ట సగటు ధర రూ.13 వేలు దాటలేదు. కరోనా సమయంలో కొంత ఇబ్బంది ఎదురైనా ఆ తర్వాత రెండేళ్లు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. 2024, 2025లో ధరల పతనం కొనసాగుతోంది. 2022, 2023 సంవత్సరాల్లో మార్కెట్లో ధరలు బాగా ఉండడంతో ఇదే తరహాలో ధరలు పెరుగు తాయని ఆశించి రైతులు మిర్చి సాగుపై ఆసక్తి చూపారు. గతేడాది జనవరి నుంచి ధరలు తగ్గడంతో (తరువాయి 4లో...)

# పాలన చేతకానిది జగన్ కే

- అందుకే 11 సీట్లు ఇచ్చి ఇంటికి పంపారు
- ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనేపింఛన్ రూ.4వేలు చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే
- పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి దత్తపుత్రుడు
- పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో గ్రామపంచాయతీ
- పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పెడితే చూస్తూ ఊరుకోము
- అసెంబ్లీకి వెళ్ళని వైసీపీ ఎమ్మెల్యేలు గన్‌మెన్‌లతో పాటు, జీతాలు వెనక్కి పంపాలి
- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఫైర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

పాలన చేతకానిది వైయస్ జగన్మోహన్ రెడ్డికే నని, అందుకే అతని పార్టీకి 11 సీట్లు ఇచ్చి ఇంటికి పంపారని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. స్థానిక రవి ప్రియ మాల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ 7 నెలల ఎన్ డి ఏ కూటమి పాలనలు చేసిన అభివృద్ధి పనులు వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధాప్య పింఛన్లను రూ. 3 వేల నుండి రూ. 4 వేల వరకు, అలాగే వికలాంగుల పింఛన్ ను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పింఛన్లను పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. 2019 నుండి 2024 వరకు అభివృద్ధిలో కుంటుపడింది అన్నారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నోచుకోలేదన్నారు. గుంతలు లేని రహదారులు లేవన్నారు. రాజధానిని నిర్వీర్యం చేశారన్నారు. నిధులు రాబట్టటంలో చేతులు ఎత్తివేసారన్నారు. అటువంటి వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి 7 నెలల పాలన పై అవాకులు చవాకులు పేలటం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లు లేకుండా, ప్రభుత్వ అధికారులే ప్రతినెలా ఒకటో తేదీ నాటికి పింఛన్లు పంచడమే కాకుండా, (తరువాయి 4లో...)

# జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### రాష్ట్ర సాంఘీ, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రకాశం జిల్లా 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం భవనంలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ ఆవరణములో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, బిఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్







పి విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం గ్రీవెన్స్ హాలులో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు, శిశు మరణాలను తగ్గించి నీటిపారుదల, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చేసి , జిల్లా నుంచి వలసలు వెళ్లకుండా స్థానికంగానే యువతకు ఉపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విస్తారంగా ఉన్న (తరువాయి 4లో...)

# జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి













భూములను ఈ విధంగా వినియోగంలోకి తెస్తామన్నారు. కనిగిరి ప్రాంతంలో పునరుత్పాదక ఇంధన పరిశ్రమ, గిద్దలూరులో లెదర్ పార్కు ఇందులో భాగమన్నారు. రామాయపట్నం పోర్టు, హార్టికల్చర్ యూనివర్సిటీ ఉన్న కందుకూరు నియోజకవర్గం కూడా త్వరలోనే ప్రకాశం జిల్లాలో విలీనం అవుతుందని మంత్రి చెప్పారు. భారత్ పెట్రోలియం రిఫైనరీ యూనిట్ కూడా త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. పొగాకు అనుబంధ పరిశ్రమలు కూడా జిల్లాలో ఏర్పడే అవకాశం ఉందన్నారు . ఈ దిశగా కూడా ఇటీవల ముఖ్యమంత్రి జరిపిన దావోస్ పర్యటనలో చర్చలు జరిగినట్లు మంత్రి తెలిపారు. నదులను అనుసంధానం చేయటం పైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఈ పరిణామం కూడా జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంతో పాటు నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకునేలా జిల్లాలో అవసరమైన చోట చెక్ డ్యాముల నిర్మాణాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బేస్తవారిపేట నుంచి ఒంగోలుకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను ఈ ఏడాదే ప్రారంభిస్తామన్నారు. పర్యాటక , ఆక్వా, గ్రానైట్ పరిశ్రమ రంగాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి తెలిపారు. ప్రకాశం యూనివర్సిటీ, ఒంగోలు డైరీ పైనా ముఖ్యమంత్రి దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు.

ఒంగోలులో విమానాశ్రయం ఏర్పాటుతో పాటు చిన్న , సూక్ష్మ పరిశ్రమలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా ఉన్న భౌగోళిక, మానవ వనరులను అందిపుచ్చుకొని జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ విజన్ – 2047 లో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ప్రస్తావించిన పది సూత్రాలను పరిగణనలోకి తీసుకొని ఆ కోణంలో జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. భౌగోళికంగా రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా అతి పెద్దదని, అభివృద్ధి పరంగానూ అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ దిశగానే జిల్లా విజన్ డాక్యుమెంటును రూపొందించామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పరంగా ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి వెనకబడిన ప్రాంతాన్ని వేరు చేసి ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. ఆ వెనుకబాటుతనాన్ని అధిగమించి అభివృద్ధిలో దూసుకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి చేద్దామని పిలుపు నిచ్చారు. సువిశాలమైన తీర ప్రాంతాన్ని, వివిధ సందర్శనీయ ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకంగా ప్రకాశం పరిఢవిల్లేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. మారి టైం బోర్డు చైర్మన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజన్ అయిన ఆక్వా రంగం పురోగతి సాధించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ



రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలోనే అధిక సంఖ్యలో దళితులు ఉన్నట్లు చెప్పారు. వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వలసలను నివారించి వారికి స్థానికంగానే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దిశగా వారిలో నైపుణ్యం పెంచేలా ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు. వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో జిల్లా గొప్ప ముందు అడుగు వేసేలా ఈ ఆవిర్భావ వేడుకల్లో ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులతో పాటు వివిధ రంగాలలో ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని పెంచిన పలువురిని ఈ సందర్భంగా అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కనిగిరిలో సైబర్ మోసం

సైబర్ నేరగాళ్ళ ఆటలు సాగలేదు. ప్రతి రోజు ఫోన్‌లలో సైబర్ నేరగాళ్ళ నుంచి ఉద్యోగులకు ఫోన్ లు వస్తున్నాయి. సైబర్ మోసాలకు గురి కావద్దని, సైబర్ నేరాలు రకరకాలుగా ఉంటాయని, వాటిని తెలియజేస్తూ పోలీసులు సర్కిల్ ఆఫీసు ఎదురు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అనుమానితుల నుండి ఫోన్‌లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని వారు చెబుతున్నారు.

# మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా జిల్లా 56వ ఆవిర్భవ దినోత్సవం




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 2)**

మానవత శాఖ ఆధ్వర్యంలో కనిగిరిలోని మాంటిస్సోరి స్కూల్ నందు ప్రకాశం జిల్లా 56వ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరు ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ప్రకాశం పంతులు గురించి, ప్రకాశం జిల్లాలో గల పలు ప్రాంతాలు వాటి గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ సోమి శెట్టి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ తనిగిండాలా శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, పసుపులేటి అరుణధర్, ఉమాకాంత్, రమణారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వంశీకృష్ణ, బొగ్గరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మృతి పై జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రగాఢ సంతాపం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

దొనకొండ పోలీస్ స్టేషన్ నందు గత మూడున్నర సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పీసీ 2636 ఎస్ .బాల ఉగ్ర (34) గత నెల 21.01.2025 న ఉదయం 5:00 ప్రాంతంలో గుంటూరు సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఆదివారం 02.02.2025 సుమారు ఉదయం 5:00 గంటలకు మరణించారు. రోడ్డు ప్రమాదం వలన మరణించడం చాలా బాధాకరమైన విషయమని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, వారికి పోలీసు డిపార్ట్‌మెంట్ తరుపున రావాల్సిన అన్ని పరిహారాలు, ప్రయోజనాలనూ సకాలంలో అందేవిధంగా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలన చేతకానిది జగన్ కే




ఉచిత ఇసుక విధానం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెత్త పన్నును రద్దు చేశారని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుకు రంగం సిద్ధం చేశారన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను దత్త పుత్రుడు అని విమర్శించటం వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు దత్త పుత్రుడని, రాష్ట్ర అభివృద్ధికి దత్తపుత్రుడని, రాష్ట్రానికి కేంద్రం నుండి అధిక నిధులు రాబట్టటంలో, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కట్టుబడి ఉన్న వ్యక్తి అని అన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామపంచాయతీలు సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. పంచాయతీలకు నిధులు ధారాళంగా వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వెళ్లి మాట్లాడలేని వైసీపీ ఎమ్మెల్యేలు తమ గన్మెన్లను వెనక పంపి, ప్రజాధనం ద్వారా తీసుకుంటున్న జీతాలను కూడా వెనక్కు పంపాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ హయాం కాలంలో చంద్రబాబు నాయుడు సతీమణిని వైసిపి నాయకులు విమర్శిస్తే, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెడతానని శపథం చేసి బయటకు వెళ్లారే తప్ప, మిగిలిన టిడిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాటం చేశారని గుర్తు చేశారు. గతంలో జనసేన ను విమర్శించిన వైసీపీ నేతలంతా నేడు జనసేన పార్టీ కార్యాలయాల వద్ద పార్టీలో చేరేందుకు క్యూలో నిలబడ్డారని పేర్కొన్నారు. దర్శి లో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కొద్ది ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారని, ఇదే తీరుగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై బురద చల్లి ఎందుకు ప్రయత్నిస్తే వచ్చే ఎన్నికలలో వైసీపీకి సింగిల్ డిజిట్ కూడా దక్కదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పట్ల అవగాహన లేని ఎమ్మెల్యేలు వైసీపీలో ఉన్నారని ఎద్దేవా చేశారు. విలేకరులు అడిగిన ప్రత్యేక సమాధానం చెప్పు పార్టీ బలోపేతానికి పార్టీలోకి చేరే నాయకులను చేర్చుకుంటామని, అయితే వైసీపీలో లా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే కుదరదు అన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పని చేసే వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, రవి ప్రియ మాల్ అధినేత కంది రవిశంకర్ మాట్లాడుతూ రాజకీయాలు వ్యక్తిగత విమర్శలకు తావివ్వకూడదన్నారు. విధానపరమైన నిర్ణయాలపై, ఆచరణలపైన మాత్రమే విమర్శలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి అత్యధిక సీట్లు రావటంలో పవన్ కళ్యాణ్ ది కీలకపాత్ర అన్నారు. నేడు దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు, అదేవిధంగా పవన్ కళ్యాణ్ వైపు చూస్తుందన్నారు. కేవలం 7 నెలల పాలనలోని రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది తో పాటుగా, కేంద్రం నుండి అత్యధిక నిధులు రాబట్టటంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు చిట్టెం ప్రసాద్, కాసాని వాసు, కళ్యాణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర తగ్గిన ఎర్ర మిరప

కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసినా సరుకు కదలడం లేదు. 2023తో పోలిస్తే మేలైన రకాలకు క్వింటాకు రూ.10 నుంచి 15 వేల వరకు ధర తగ్గింది. మేలు రకాలు బాడిగ, దేవనారు డీలక్సు, తేజ వెరైటీలకు 2022, 2023 సంవత్సరాల్లో క్వింటా ధర గరిష్టంగా రూ.20 వేల నుంచి రూ.28 వేలు పలికింది.

**నష్టాల బాటలో రైతులు**

గత ఏడాది, ఈ ఏడాది సగటున కింటా ధర రూ.10 వేల నుంచి రూ.15 వేలు తగ్గింది. ఎకరాకు సగటున పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. ధర తగ్గడంతో ఎకరాకు రూ. లక్ష నుంచి రూ. లక్షన్నర వరకు రైతులకు నష్టం వస్తోంది. గతేడాది ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎకరాకు రూ. లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు రెండేళ్ల క్రితం కనీసం లక్షన్నర వరకు లాభాలు వచ్చేవి. 2024లో ఎకరాకు రూ. లక్ష వరకు నష్టం వచ్చింది. 2025లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని, ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేదని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు తగ్గిస్తున్నారు.

**మిరుప కాయలు తెల్లగా వస్తున్నాయి**

**పారా సుబ్బారావు, మిర్చి రైతు, కుందంపల్లి**

ఆరు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశా. తొలి కాపు కోసి పంట కల్లంలో అరబెట్టాను. గతంలో కురిసిన వర్షానికి కాయలన్నీ తడిచాయి. తొడేలు కాయలన్నీ తెల్ల కాయలుగా మారుతున్నాయి. వీటిని యార్డుకు తీసుకువెళితే క్వింట రూ.ఐదు వేలకు కూడా కొనే పరిస్థితి లేదు. ధర తగ్గడంతో నష్టాలు తప్పేలా లేవు. పంట చేతికొచ్చి అమ్ముకునే తరుణంలో ధర పతనమైంది. దీంతో ఆశలపై నీళ్లు చల్లినట్లు ఉంది. రోజుకు రూ.500 చొప్పున కూలి ఇచ్చి కాయలు కోయించాము. ప్రస్తుతం ధరలు చూస్తే ఆందోళన తప్పడం లేదు.

# ప్రజా సమస్యల పై పోరాటంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రత్యేక శైలి

డివిజన్ ఇంచార్జి ఎంఎన్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ తన కార్యాలయంలో ఆదివారం అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా, ప్రజా సమస్యల పై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల పక్షాన షణ్ముఖ వెలుగు దినపత్రిక నిలవడం గర్వకారణమని అని కొనియాడారు. ప్రజా సమస్యల పై ప్రత్యేకమైన కథనాలతో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. షణ్ముఖ వెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెంది మేటి దినపత్రికలతో పోటీ పడి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, షణ్ముఖ వెలుగు డివిజన్ ఇంచార్జ్ ఎం ఎన్ రెడ్డి, బొందిలి కాశీరామ్ సింగ్, మార్కెట్ శ్రీను, వీరయ్య, అన్వర్ హుస్సేన్, బాలకృష్ణ, గాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

జిల్లాను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళతామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. నగరంలోని ప్రకాశం భవన్ నందు ఆదివారం జరిగిన ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్ని మాట్లాడుతూ అందరికీ ముందుగా జిల్లా అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు, 55 వసంతాలు పూర్తిచేసుకుని 56వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మనందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ ప్రకాశం జిల్లా నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పూర్తిగా వెనుకబడిగిపోయింది. ఈ కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కష్టపడి ఈ ఈ ప్రకాశం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని లాయర్ పేట సాయిబాబా దేవస్థానం నందు ప్రకాశం పంతులు విగ్రహంకు స్థానిక టీడీపీ నాయుకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ కుసుమకుమారి, కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ హర్షణీయం

## మండల బిజెపి అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 2)

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దేశవ్యాప్తంగా వరుసగా ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే విధంగా ఉందని ఎర్రగొండపాలెం బిజెపి మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం బిజెపి మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైనటువంటి గ్రామాల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో దేశంలోని గ్రామాలు పట్టణాలు నగరాలు అభివృద్ధి చెందే విధంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ నందు గరీబ్ యూత్ అన్నదాత నారీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. సబ్ కాసాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చాంసినీయంగా మారాయని చెప్పారు. భారత్ అధిక వృద్ధి సాధిస్తున్న దేశంగా నిలిచిందని అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ గద్దెనెక్కిన తరువాత దేశం ముందుకు వెళ్లే దిశగా అన్ని విధాల కృషి చేస్తుందని మళ్లీమళ్లీ మనం భారతీయ జనతా పార్టీనే గద్దెనెక్కించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు నిర్మల సీతారామన్ తదితర నాయకులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు.

# ఘనంగా "శ్రీ కృష్ణలీలారింఛోళి" గ్రంథావిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

స్థానిక ఒంగోలులోని యన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం ప్రముఖ పద్యకవి, గిడుగు పురస్కార గ్రహీత డివియం సత్యనారాయణ రచించిన "శ్రీకృష్ణ లీలారింఛోళి" గ్రంథావిష్కరణ అవనిగడ్డ శాసనసభ్యులు పూర్వ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. కళామిత్రమండలి (తెలుగు లోగిలి)-వీవీఐటీ సంస్థల సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పద్యం తెలుగు వాడి ఆత్మ అని, భక్తి మానవుని సన్మార్గంలో నడిపించేందుకు ఉపయోగపడుతుందని, సత్యనారాయణ రచించిన శ్రీకృష్ణ లీలా రింఛోళి భక్తి పూర్వక పద్యకావ్యం సహృదయ హృదయ ప్రశంసా పాత్రమైనదని, పేజీకొక పద్యాన్ని హృద్యంగా, దానికి తగ్గట్టు గద్య రూపంలో వివరణ, అంతకు మించి వాటికి సరితూగే రీతిలో మనోహర చిత్రాన్ని జోడించటంలో కవి ఆలోచన సరళి పాఠకులను ఎంతగానో ఆకట్టుకుందని , ఈ కావ్యం కవికి ఎనలేని కీర్తిని, గుర్తింపును సంపాదించి పెడుతుందని ప్రశంసించారు.సభకు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గుంటూరు వివా-వివిఐటి తరపున ప్రతినిధి గా విచ్చేసిన మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ మా సంస్థ పక్షాన ఇలాంటి గొప్ప పుస్తకాన్ని వెలుగులోకి తెచ్చే అవకాశం కలిగినందుకు, ముద్రించే అవకాశం కలిగించినందుకు చాలా సంతోషంగా ఉందని,ఇటువంటి రచనలు సత్యనారాయణ కలం నుంచి మరెన్నో రావాలని కోరుకుంటున్నానని,తన ఆశీస్సులను అందించారు.గౌరవ అతిథిగా హాజరైన కళారత్న, సరస్వతీపుత్ర డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని సమీక్షిస్తూ 152 పద్యాలతో భక్తి సాహిత్య లోకానికి ఇచ్చాడని, ఇవి ముక్తకసమూహం(రింఛోళి) అయినా కావ్య గౌరవానికి ఎంతో అర్హమైనదని, ఈ గ్రంథం కవితాలాలిత్యానికే కాకుండా, అతని వ్యక్తిత్వానికి దర్పణమని , భక్తిని, భావావేశాన్ని రంగరించి రచయిత ఈపుస్తకాన్ని మనకందించారని తెలిపారు.ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), భాషావిభూషణ నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ,ఖజానాశాఖ ఉప సంచాలకులు అన్నాపంతుల జగన్నాధరావు, కళామిత్రమండలి ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి,శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబులతోపాటు గాడేపల్లి దివాకర్ దత్తు , పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి ఘోర కవి సంపత్, యు.వి రత్నం తదితరులు కవి కృషిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నిర్వాహకులు, కవులు కవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రచయిత స్పందిస్తూ ఇందరి పెద్దల సమక్షంలో నా పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దీనికి కారకులైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సభకు ముందు మోదుగుల రవికృష్ణ రచించిన "శ్రీకృష్ణ భక్త సంవాదం"గల్పికను ధేనువకొండ వెంకట సుబ్బారావు బృందం చక్కగా ప్రదర్శించారు.జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రముఖ గాయిని చల్లా నాగేశ్వరమ్మ జిల్లా గేయాన్ని ఆలపించారు. అనంతరం చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన దేశభక్తి జానపద నృత్యాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ సభకు కోవెలకుంట్ల బాలకోటయ్య,మిడసల మల్లికార్జునరావు,..డా.సంతవేలూరి కోటేశ్వరరావు,బీరం అరుణ, మహతి తన్నీరు బాలాజీ, ఓరుగంటి ప్రసాద్ , నాళం నరసమ్మ, కందుల మధు, నిమ్మల వెంకయ్య, బండారు సునీత, యన్ లక్ష్మీనాంచారమ్మ, తదితరులు నిర్వహణ సహకారాన్ని అందించారు.










# చంద్రబాబు కృషి, మోదీ సహకారంతోనే రాష్ట్రానికి నిధులు

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపుల పై హర్షం వ్యక్తం చేసిన చీఫ్ విప్ జీవీ



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 2)

ఎన్డీయే బంధం, సీఎం చంద్రబాబు కృషి, రాష్ట్రం పట్ల ప్రధాని మోదీ ప్రత్యేక ఆదరణ బడ్జెట్ కేటాయింపుల రూపంలో మరోసారి స్పష్టంగా కనిపించిందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న అపారమైన నమ్మకం, అందించిన అఖండ విజయం కేంద్ర నుంచి నిధుల రూపంలో వరదగా తిరిగి వస్తోందన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన బడ్జెట్‌లో, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్రం పేరు పెట్టి మరీ ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు గతేడాది ఇచ్చిన రూ. 5,512 కోట్ల కంటే రూ.424 కోట్లు అదనంగా రూ.5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారన్న జీవీ.. తద్వారా రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆయన ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే సమయంలో విశాఖకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్యాకేజీని అమల్లోకి తేవడం రాష్ట్రంలో, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఇటీవల ప్రకటించిన 11,917 కోట్లు ప్యాకేజీని నిజం చేస్తూ పాత బడ్జెట్‌లో కేటాయింపుల్ని 620 కోట్ల నుంచి 8వేల 622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో 3,295 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు, పీఎం మోదీ సంకల్పం కారణంగానే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించిన జల్‌జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవలే అందుకు సంబంధించి రాష్ట్రం తరపున రూ.70వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చిన నేపథ్యంలో సింహ భాగం మేలు జరిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ఎంపీలు ముందు నుంచి రంగాలు, శాఖల వారీగా శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేయడం కారణంగా గత బడ్జెట్ కేటాయింపులు, ప్రకటల్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆర్థికమంత్రి చెప్పడం కూడా రాష్ట్రానికి మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఇవి కాకుండా మౌలిక సదుపాయల కల్పనకు కేంద్రం ప్రకటించిన రూ.1.5లక్షల కోట్ల ప్యాకేజీలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని, ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

# విధేయతకు వెన్నుపోటుకు పోటీ - కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 2)

ఫిబ్రవరి 3వ తేదీ జరగనున్న నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు డిప్యూటీ మేయర్ ఎన్నికలకు సంబంధించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా కరిముల్లాకు బీఫారం అందజేశారు. కాకాణి, పర్వతరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచి, అధికారం కోసం పార్టీ ఫిరాయించి, పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే వారిపై విప్ జారీచేసి, వేటు వేస్తామన్నారు కాకాణి. విప్ గా కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జునను నియమిస్తున్నట్లు ప్రకటించారు జిల్లా అధ్యక్షులు కాకాణి. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాల ఇంఛార్జీలు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకుల సూచన మేరకు మైనార్టీ నేత కరీముల్లాను పోటీకి దింపుతున్నాం. డిప్యూటీ మేయర్ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కొందరు పార్టీకి ద్రోహం చేసి, టిడిపిలో చేరిన వారు ఆత్మ ప్రభోదం మేరకు ఓటు వేయాలి. నెల్లూరు జిల్లాలో మైనారిటీలకు మొదట పెద్ద పీట వేసిన ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. మేము మైనార్టీ అభ్యర్థిత్వాన్ని పరిశీలించిన తర్వాతనే టీడీపీ మైనారిటీలకు అవకాశం కల్పించిందన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ఒక కార్పొరేటర్‌ను గెలిపించుకోలేకపోయినా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఫారంపై గెలిచిన వారిని నిసిగ్గుగా తమ అభ్యర్థి అని ప్రకటించుకొని, బీఫారం ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

**మా పోటీ తెలుగుదేశం పార్టీ పై కాదు :** ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి, విధేయతకు వెన్నుపోటుకు మధ్య జరుగుతున్నవి. నైతిక విలువలకు, మోసానికి మధ్య పోటీ జరుగుతుండడంతో నెల్లూరు ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచిన వారికి విప్ జారీ చేస్తున్నాము. ధిక్కరిస్తే అనర్హత వేటు తప్పదన్నారు. మంత్రి నారాయణకు అవగాహన లేక, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తెలుగుదేశంలోకి చేరారని ప్రకటించాడు. మంత్రి నారాయణకు ప్రజాబలం గురించి, సంక్షేమ పథకాల గురించి అవగాహన లేదు. సూపర్ సిక్స్ అమలు చేశారాపథకాల పట్ల ఆకర్షితులయ్యేందుకు, అధికారం ఉందని మా కార్పొరేటర్లను ప్రలోభ పెడుతున్నారు. మంత్రి నారాయణని ప్రతి కార్పొరేటర్ బెదిరిస్తున్నారు. పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లు పోటీ చేస్తామంటున్నారుపోటీ చేస్తామన్న వారందరికీ బుజ్జగించేందుకు ఆయన డబ్బులు పంపిణీ చేస్తున్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు రాజ్యాధికారం వైపు అడుగులేయిస్తూ,గతంలో అబ్దుల్ అజీజ్ కి మేయర్ గా అవకాశం ఇస్తే ఆయన పార్టీ మారి తన రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పెట్టుకున్నాడు. అజీజ్‌తో వెళ్లిన కార్పొరేటర్లు దాదాపు ఎవ్వరూ కూడా, కార్పొరేటర్లుగా కొనసాగలేకపోయారు. పార్టీ మారితే రాజకీయ జీవితం అంతం అవుతుందని ప్రస్తుత కార్పొరేటర్లు గ్రహించి, గత కార్పొరేటర్ల మాదిరిగా వ్యవహరించి ఓచరిత్ర హీనులుగా మిగిలిపోవద్దని హితవు చెబుతున్నామన్నారు.




# 1వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తాం

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 2)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1, 2 డివిజన్‌లలో 20.65 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడు, ముస్లింల ఖబ్రస్తాన్ పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గత వైసిపి పాలకులు ముస్లింల ఖబ్రస్తాన్ పనులను నా పై కోపంతో మధ్యలో నిలిపివేశారు. మరలా ఈరోజు ఆ పనులకు శంకుస్థాపన చేసి పునః ప్రారంభం చేయడం జరిగింది. ఖబ్రస్తాన్ పూర్తికావడానికి కావలసిన మరికొంత నిధులను కూడా అతి త్వరలో ఏర్పాటు చేసి పూర్తి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పెద్ద వార్డు 1వ డివిజన్ , ఈ వార్డు పై ప్రత్యేక దృష్టి సారించి, మరికొంత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పేద, నిరుపేద, సామాన్య , మధ్యతరగతి కుటుంబాలు నివసించే ప్రాంతాలల్లో ప్రజా సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి కృషి చేయడమే నా లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులతో కంపెనీలు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జులు కుదుముల చిరంజీవి, సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు జావీద్, రాచూరు జానకి రామయ్య, గంగి జయరామి రెడ్డి, ఓటూరు సురేంద్ర యాదవ్, చెవికల సుబ్బరామయ్య, యనమల శేషు, రాచూరు జనార్దన్, శ్రీనివాసులు రెడ్డి, మేకల హరి, అజయ్, హుస్సేన్, బాబు, రాజేష్, షరీఫ్, సర్దార్, గంగాధర్, గౌరి, శశి, గయాజ్, ప్రసాద్, నరసింహ నాయుడు, ప్రసాద్ నాయుడు, తంబి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మని, రిజ్వాన్, తిరుమల, ఖాజా, అజీజ్ ఉల్లా, ఫిరోజ్, రాజు, వెంకటసుబయ్య, షమీ పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 2)

నెల్లూరు నగర పాలక సంస్థకు సోమవారం డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. ఈ మేరకు ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించి వైసీపీ పార్టీ తరఫున ఊటుకూరు నాగార్జున విప్‌గా నియామకం చేస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు సిటీ కార్పొరేషన్ పరిధిలోని 54 మంది కార్పొరేటర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన వారే కాబట్టి ఇప్పటివరకు వారెవరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయని వారు కావడంతో వారంతా వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లే కావడంతోనేడు ఊటుకూరు నాగార్జున ద్వారా వారందరికీ విప్ జారీ చేయబడుతుంది. విప్పును తిరస్కరించి పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉందన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుంది.

# క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్‌తో కేసులు ఛేదించాలి

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

## గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)**

మార్కాపురం డిఎస్పీ పోలీస్ కార్యాలయాన్ని ఆదివారం గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వార్షిక తనిఖీ నిర్వహించారు. సబ్ డివిజన్ పరిధిలో ముఖ్యమైన కేసుల వివరాలు, నేర నియంత్రణ చర్యలు, నేరాల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ఆరా తీసారు. క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్‌తో కేసులను ఛేదించాలని సూచించారు. నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా గుంటూరు రేంజ్ ఐ.జి ఆదివారం మార్కాపురం డిఎస్పీ ఆఫీస్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సబ్ డివిజన్ కార్యాలయ అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సీ,ఎస్టీ, పోక్సో కేసులు, క్రైమ్ రిజిస్టర్స్, జీసీఆర్ రిజిస్టర్స్, మంత్లీ రివ్యూ ఫైల్స్,ఓ.ఈ ఇతర రికార్డ్సలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలిపారు. ముందుగా ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేరాలు, శాంతి భద్రతల అంశాలపై మార్కాపురం డీఎస్పీ నాగరాజుతో క్షుణ్ణంగా చర్చించారు. గతంలో నమోదు కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెట్టి కేసులను నమోదు చేయాలని, రిపీటెడ్ అఫెండర్స్‌పై , భూకబ్జాదారులపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఐజి ఆదేశించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన









చర్యలు తీసుకోవాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి పుణ్యాన్నిపెంపొందించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. గుంటూరు ఐజి వెంట మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సబ్ డివిజన్ సిఐలు సుబ్బారావు, మల్లికార్జున, రామకోటయ్య, సురేష్, ప్రభాకర్ రావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# నేరాల నియంత్రణ పై డ్రోన్ కెమెరాలతో నిఘా

## ఎస్పీ దామోదర్





**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 2)**

జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. కంభం మండలం, కందులాపురం గ్రామానికి చెందిన కేతం శ్రీనివాసులు (ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రెసెంట్, సభ్యులు) ఆదివారం కంభం పోలీస్ స్టేషన్‌లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ , డీజేఐ ఏఐఆర్ 3ఎస్ కెమెరాను అందజేశారు.

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్పూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు, నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటు మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సీఐ మల్లికార్జునరావు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కంభం ఎ నరసింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనిత్ స్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 2)**

స్థానిక 13వ వార్డులోని జెనిత్ స్కూల్ నందు శనివారం నాడు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. జనిత్ స్కూల్ స్థాపించి 25 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా స్కూల్ నందు ఘనంగా సెలబ్రేషన్స్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రంగమ్మ హాస్పిటల్ డాక్టర్ దశరథ్, ఏపీ ఆర్ డి సి లెక్చరర్ వెంకట్రామిరెడ్డి, ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధన్ ఎంఈఓ 2 అల్లి సురేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించడంలో ఒక సముచిత స్థానాన్ని కలిగిన స్కూలు జనిత్ స్కూలు అని అన్నారు. విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించి దాని ద్వారా విద్య నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తెస్తారని ఆయన ఆకాంక్షించారు. అజ్ఞానపు చీకటిలు తొలగిపోయి జ్ఞాన జ్యోతులు పాఠశాలలోనే వెలిగించబడతాయని అలా జ్యోతుల వలె వెలుగుతూ నిరంతరం నూతన విషయాలను అభ్యసిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వారు కోరారు. అనంతరం పాఠశాల నందు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి తమ స్కూల్ ను ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరుషలుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తమ స్థాయి శక్తుల కృషి చేశామని నేడు ఎంతో మంది విద్యార్థులు పలు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి ఉండడం తమకెంతో ఆనందదాయకమని భవిష్యత్తులో కూడా నూతన అంశాలను అన్వేషించడంలో విద్యార్థులకు తోడ్పాటు అందించడంతోపాటు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతూ వారి అభిలాష ఆకాంక్ష కు తగ్గట్లుగా విద్యా బోధన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పద్మజా మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా విద్యార్థుల కు విద్యను అందించడంతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని అంతేకాకుండా పేద విద్యార్థులకు సైతం అతి తక్కువ ఫీజులతో విద్యను అందించడంలో తమ పాఠశాల ముందుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జెనిత్ స్కూల్ బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# గీత కార్మికులకు మద్యం షాపులు హర్షణీయం

## గూడూరు, బాలాయపల్లి, ఓజిలి ఈడిగలకు కేటాయింపు

## ఈడిగ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ససిమరా అంటున్న తాసిల్దారులు

## దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వడం లేదు

## ఇదేమి చోద్యం అంటున్న కల్లు గీత కార్మికులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 2)**

ఎన్నికల్లో కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలపరుస్తూ ప్రకటన జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 335 మద్యం షాపులను గీత కార్మికులకు కేటాయిస్తూ ఈ నెల 27వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రకటనలు జారీ చేశారు. ఈ క్రమంలో జనవరి 28వ తేదీన గూడూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఏ ఈ ఎస్ ఊహ కల్లుగీత కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి గూడూరు, బాలాయపల్లి, ఓజిలి కేంద్రాలగా మద్యం షాపులను ఈడిగా కులాల వారికి కేటాయించారని ఫిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గూడూరు ఎక్సైజ్ డివిజన్లోని గూడూరు, బాలాయపల్లి, ఓజిలి మండల కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున గీత కార్మికులైన ఈడిగలకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులను వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని ముఖ్యంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, తిరుపతి ప్రాంతాల్లో ఈడిగ, గూడూర్ డివిజన్లో గమళ్ల, గౌడ అని ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో శెట్టిబలిజ, నాగశయన, సొండి అని పిలుస్తారు. అయితే గూడూరు డివిజన్లోని కల్లుగీత కార్మికులకు గమళ్ల, గౌడ కులం పేరుతో కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని గౌడ సంఘ నాయకులు, కల్లుగీత కార్మికులు పేర్కొంటున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడం లేదు అన్న చందాన వ్యవహరిస్తున్నారని కల్లుగీత కార్మికులు వాపోతున్నారు. గూడూరు డివిజన్లో తాసిల్దారులు ఇచ్చే కుల ధ్రువీకరణ పత్రంలో గౌడ, గమళ్ళ ఇచ్చి ఉన్నారన్నారు. అయితే తిరుపతి జిల్లా పరిధిలోని శ్రీకాళహస్తి, తిరుపతి ప్రాంతాల్లో మాత్రమే ఈడిగ అని కుల ధ్రువీకరణ పత్రం ఇస్తారని గూడూరు డివిజన్లో ససేమిరా ఇచ్చేది లేదని తాసిల్దారులు పేర్కొంటున్నారనీ తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా వారి ప్రయోజనాలను నెరవేరాల జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి కల్లుగీత కార్మికులకు ఈడిగ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కల్లుగీత కార్మిక నాయకులు, కార్మికులు కోరుతున్నారు.

# ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పించిన పోతినేని




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధిలో వెనకబడి ఉందని, కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు.

# టీడీపీలో చేరిన పలువురు నాయకులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

ఒంగోలు నగరం మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామ నాయకులు నల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ సమక్షంలో టీడీపిలో చేరారు. వారికీ టీడీపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నల్లూరి వెంకట్రావు, మలసాని వెంకట రమణరావు, మలసాని కోటేశ్వరరావు, నల్లూరి చింప్రియ, ఉప్పుగుండూరి నాగేశ్వరావు, పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) నల్లూరి అశోక్, నల్లూరి శ్రీను , నర్రా శ్రీనాధ్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అద్భుతం

## ముత్తరాసుపాలెం గ్రామంలో పర్యటించిన జనసేన పార్టీ నాయకులు




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 2)**

మండలంలో ముత్తరాసుపాలెం గ్రామంలో పర్యటించారు జనసేన పార్టీ నాయకులు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అద్భుతంగా ఉంది, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అహర్నిశలు నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. పొన్నలూరు మండలంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది అంటూ ప్రజలు ఆనందాన్ని తెలియజేస్తున్నారు. ముందుగానే పెన్షన్లు పంపిణీ, పెన్షన్ల పెంపుదల, దివ్యాంగులకు పెన్షన్లు రెట్టింపు, అన్నా క్యాంటీన్లు, గుంతల రోడ్లు పూడ్చివేత, చెత్త పన్ను రద్దు, ఉచిత ఇసుక, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా మహిళలకు సహాయం వడ్డీలేని రుణాలు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం ఇటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయి అంటూ ప్రజలు ఆనందంతో ఆదివారం జనసేన నాయకులతో ఆనందాన్ని పంచుకున్నారు అంటూ జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, కర్ణ తిరుమలరెడ్డి, పత్తిపాటి మాధవరావు, షేక్ ఖాజావలి, గోగన చిన్నబాబు, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, వేల్పుల నాగరాజు, దారం పవన్ నాయుడు, గుర్రం వీరయ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సంతనూతలపాడు ఎస్ఐ మానవతా దృక్పథం

## ప్రమాదంలో గాయపడిన యువకుడిని తన పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలింపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక సమీపంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రహదారిపై పడి కొన ఊపిరితో కొట్టు మిట్టలాడుతున్న గోళ్ళ ఏడుకొండలు యువకుడ్ని మానవతా దృక్పథంతో ఆదివారం సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు తన పోలీస్ వాహనంలో వెంటనే ఎక్కించుకొని చికిత్స





నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఒంగోలు ఎన్జీవో కాలనీకి చెందిన ఏడుకొండలు తన మోటార్ సైకిల్‌పై వెళుతూ సంతనూతలపాడు మండలం ఏండ్లూర్ డొంక ప్రాంతానికి చేరుకునేసరికి తను వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడి రహదారిపై అపారస్మృతితో పడిపోయాడు. ఈ సంఘటనను అటుగా వెళుతున్న సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వి అజయ్ బాబు పరిశీలించి వెంటనే జీబు ఆపి సదరు వ్యక్తిని చూసి వెంటనే జీబులో ఎక్కించుకొని మానవతా లక్ష్యంతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఎస్ఐ అజయ్ బాబు సేవలను పలువురు స్థానికులు ఈ సందర్భంగా ప్రశంసించారు.

# పమిడిపాడులో వైభవంగా తులసీమాత ప్రతిష్ఠ మహోత్సవం

## శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి ప్రత్యేక పూజలు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 2)

నూజెండ్ల మండలం పమిడిపాడులో తులసీమాత ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కూడా పాల్గొన్నారు. అమ్మవారికి పూజల అనంతరం అర్చకులు వారందరికీ వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ సతీమణి లీలావతి మాట్లాడుతూ అందరికీ మేలు జరగాలని, జీవీ ద్వారా, ప్రభుత్వం ద్వారా తమ సంస్థలు, శివశక్తి ఫౌండేషన్ ద్వారా స్థానికంగా చేయూత లభించాలనే ప్రార్థించినట్లు తెలిపారు.

# కంభం స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్

పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ

సిబ్బంది పని తీరుపై ఆరా

పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి

విధుల పట్ల అంకితభావంగా ఉంటూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

సైబర్ నేరాలను ఛేధించటం కంటే నివారణ ఉత్తమ మార్గం

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 2)

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం, బేస్తవారపేట పోలీస్ స్టేషన్‌లను ఆదివారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్, సీడీ ఫైల్స్, పోలీస్ క్వార్టర్స్, ప్రాపర్టీ రికవరీ, స్టేషన్ పరిధిలోని మ్యాప్ మరియు తదితర అంశాలను పరిశీలించి, రికార్డ్స్ నిర్వహణలో సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కనుక దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్/కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు. వృత్తిపరంగా, ఆరోగ్యవరంగా, కుటుంబ వరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సీఐ మల్లికార్జున రావు, కంభం ఎస్ఐ నరసింహారావు, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్ర బాబు, సిబ్బంది ఉన్నారు.









# ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలకు యుటియఫ్ ఉద్యమ బాట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

ఉపాధ్యాయ ఆర్థిక బకాయిల కోసం యుటిఎఫ్ ఉద్యమబాట పడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్‌హై తెలిపారు. యు.టి.యఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఒంగోలు యు.టి.యఫ్ కార్యాలయంలో ఆదివారం యు.టి.యఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యు.టి.యఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, నూతన ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలైన ఇప్పటి వరకు ఏ ఒక్క ఆర్థిక బకాయిలును మంజూరు చేయలేదు. 12వ పి.ఆర్.సి ఏర్పాటు చేయలేదు కమిటి ఆలసమైతే 29% ఐ.ఆర్ అయిన ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలం లోని డి.ఎ బకాయిలు, సరెండర్లీవ్స్ బకాయిలను కూడ మంజూరు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలైనప్పటికి ఇప్పటికి ఆర్థిక బకాయిల సమస్యలను పరిష్కరించ నందున యు.టి.యఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాట బాట పడతామని యు.టి.యఫ్ ప్రభుత్వానికి తెలియజేస్తుందన్నారు. యు.టి.యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాల మూత పడకుండా జి.వో నెం.117ను రద్దుచేయాలని కోరారు. గత ప్రభుత్వహయాంలో 3,4,5 తరగతలున్నదని నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యాశాఖ వ్యవస్థను గాడిలో పెడతామని, విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు తెలియజేయడం హర్షనీయం, దీనిని యు.టి.యఫ్ ఆహ్వానిస్తుంది. యు.టి.యఫ్ సీనియర్ నాయకులు యం. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యావ్యవస్థ పటిష్టంగా ఉ ండాలంటే రాష్ట్రంలో జి.వో.నెం.117 ను దర్దు చేయాలని ఏఒక్క పాఠశాలను మూతవేయకూడదు. పంచాయితీలో 60దాడిన ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వం ఆరకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేసంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా కోశాధికారి ఎన్ జనస్వామి, జిల్లా కార్యదర్శి టి రమణరెడ్డి, పి బాల వెంకటేశ్వర్లు, టి రాజశేఖర్, ఎం శ్రీను, పి వెంకటేశ్వర్లు, నల్లూరి వెంకటేశ్వర్లు, కే వెంకయ్య, ఏ సురేష్, బి బాబు నాయక్, ఎం సంధ్యారాణి, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం రాము, తదితరులు పాల్గొన్నారు






# 7న లక్ష డప్పులు, వేలగొంతులు కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

ఫిబ్రవరి 7వ తేదీ హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేలగొంతులు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఒంగోలు అంబేద్కర్ భవనంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ పోస్టర్ ఆవిష్కరించారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఏబిసిడి వర్గీకరణను అమలుపరచడంలో ప్రభుత్వాలు మేనమేషాలు లెక్కిస్తున్నాయని దీనికి నిరసనగా హైదరాబాద్ ఏడో తేదీన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను



తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ఏపీ నుండి కూడా వేలాదిగా మాదిగలు తరలి రాబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి తిరువీది బాబురావు మాదిగ ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు ప్రభుదాసు మాదిగ, పునూరి రామారావు,కోడూరి ఆదాము, గద్దల రమేష్,రాయపాటి సుబ్బారావు,కమ్మంపాటి రాజీవ్, మత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వంతోనే మెరుగైన ఫలితాలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 2)

పోటీతత్వం ఉంటేనే విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్యామల వెంకటేశ్వరరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పోటీ పరీక్షలు జరిగాయి. ఈ పోటీ పరీక్షలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులే సివిల్స్‌లో రాణిస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కనిగిరి ప్రాంతానికి చెందిన పలువురు ఐపిఎస్‌లుగా ఎంపికై కనిగిరి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. గ్రామీణ విద్యార్థులు పట్టుదలతో చదివితే సాధించలేనిది ఉండదన్నారు. శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ 13 ఏళ్ళుగా ప్రతి ఏటా నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నామన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గన్నవరం బ్రిడ్జిని ఎమ్మెల్యే ఉగ్ర పరిశీలించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పిల్లర్స్ మొదటి సారి ఎమ్మెల్యేగా ఉగ్ర ఉన్నప్పుడు పూర్తి చేశారు. పదేళ్ళుగా ఆ బ్రిడ్జి అసంపూర్తిగా ఉంది. మరలా ఎమ్మెల్యేగా ఉగ్ర గెలిచిన తర్వాత నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. గన్నవరం బ్రిడ్జి ఎమ్మెల్యే ఉగ్ర వలనే పూర్తవుతుందని, ఆయనకు రుణపడి ఉంటామని స్థానికులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట చిలకల వెంకటేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం, బీరం వెంకటేశ్వరరెడ్డి, ఇంద్రభూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ఉపాస్ వైద్యులు మోసం చేశారు

## ఇవ్వాల్సిన ట్రీట్మెంట్‌కు బదులుగా వేరే ట్రీట్మెంట్ ఇచ్చారు

## అందుకే వ్యక్తి మృతి చెందారు

## బంధువుల ఆరోపణ

## ముందే క్రిటికల్ అని చెప్పాం వైద్యుల వివరణ

## ఉపాస్ ఎదుట వాగ్వివాదానికి దిగిన మృతిని బంధువులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

రోగికి వచ్చిన రోగానికి బదులుగా వేరే రోగానికి వైద్యం చేయటం వల్లే హుస్సేన్ చనిపోయారని మృతుని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని రైల్వే స్టేషన్ రోడ్డు గల ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదుట మృతుని బంధువులు హాస్పిటల్ యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. వివరాల్లోకి వెళితే ఒంగోలులోని భరత్ కాలనీకి చెందిన ఎస్కే హుస్సేన్ (50) జ్వరంతో ఉపాస్ హాస్పిటల్ యాజమాన్యంలో ఒకరైన డాక్టర్ శ్రీనివాసరావుకు చెందిన సిమ్స్ హాస్పిటల్ లో 2025 జనవరి 15వ తేదీన వైద్యం నిమిత్తం చేరారు. మూడు రోజుల ట్రీట్మెంట్ తర్వాత మెరుగైన వైద్యం పేరుతో జనవరి 18వ తేదీన ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు పేషెంట్‌ను మార్చారు. అప్పటి నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ట్రీట్మెంట్ కొనసాగించిన వైద్య బృందం చేతులు ఎత్తివేసి, చెన్నైకి తరలించాలని మృతుని బంధువులకు సూచించారు. హుస్సేన్ ను చెన్నైకి తరలించేందుకు రెడీ చేసుకుంటున్న లోపే ఆదివారం మృతి చెందారు. దీంతో మృతుని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోగికి వచ్చింది ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి అని, అయితే వైద్యులు ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్యం నిర్వహించకుండా, వేరే దానికి వైద్యం నిర్వహించడం వల్లే హుస్సేన్ మృతి చెందారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగాడు. హాస్పిటల్ వైద్య బృందం మాత్రం తాము చేసింది సరైన వైద్యమేనని, క్రిటికల్ కేస్ అని ముందే చెప్పామని, వారు ఇష్టపడే ఇప్పటి వరకు వైద్యం చేయించారని, మృతున్ని బతికించేందుకు తాము శాయ శక్తుల కష్టపడ్డామని వివరణ ఇచ్చారు.





# ఏపీజేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ చైర్మన్‌గా పిన్నిక మధుసూధనరావు ఎన్నిక






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

ఏపీజేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం ఈ ఆదివారం జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశములో ఏపీజేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ చైర్మన్‌గా పిన్నిక మధుసూధనరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.వీరు ప్రస్తుతం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘము అధ్యక్షులుగా పనిచేయుచున్నారు. ఈ సమావేశము అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు జిల్లా జనరల్ సెక్రటరీ కందుల వెంకటేశ్వర్లు, ఏపీజేఏసీ అమరావతి మహిళా చైర్ పర్సన్ ఎన్ జయలక్ష్మి, ఏపీజేఏసీ వైస్ చైర్మన్, ఏపీ జీవోవీటీ క్లాస్ ఫోర్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కోమటిగుంట వెంకటేశ్వర్లు, డ్రైవర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ వీపీ ఆంజనేయ కుమార్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆర్ వాసుదేవరావు, ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీజేఏసీ అమరావతి కార్యవర్గ సభ్యులు ఇంద్రగంటి ఆంజనేయులు, అనపర్తి ఇస్సాక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తంగిరాల పల్లి ఎస్సీ కాలనీకి రోడ్డు మంజూరు




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 2)**

ఎప్పటినుంచో పరిష్కారం కానీ సమస్య నేడు కూటమి ప్రభుత్వం ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గ గూడూరి ఎరిక్షన్ బాబు సమస్యను పరిష్కరించడంతో ఆ గ్రామ ప్రజల్లో ఆనందచాయలు నెలకొన్నాయి. ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం తంగిరాల పల్లి పంచాయతీలోని ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి గుంతలమయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను ఎన్నికల ముందు ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రభుత్వం వచ్చిన వెంటనే అధికారులతో మాట్లాడి 55 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, ఐటీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను, జిల్లా బీసీలు మీడియా కోఆర్డినేటర్ తోకలు ఎల్లయ్య ఆ రోడ్డుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు దీంతో ఆ ఎస్సీ కాలనీ వాసులలో ఆనందం వ్యక్తం చేస్తూ మాకు ఈ సహాయం చేసిన గూడూరి ఎరిక్షన్ బాబుకు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటామని ఆ కాలనీ వాసులంతా ముక్తకంఠంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ బాలాజీ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కన్నెబోయిన సుబ్బయ్య, కుర్రా శ్రీను, లింగాల ఆశీర్వాదం, లింగాల నాగలక్ష్మియ్య, చిన్న కాశయ్య, లింగాల ప్రసాద్ రావు, లింగాల నాగయ్య, చాట్ల ఆవులయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.


# టంగుటూరి ప్రకాశం పంతులుకు ఘన నివాళులు

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘన నివాళిలులర్పించారు. ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో మొట్టమొదటిసారిగా ప్రకాశం జిల్లా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 2,1970వ తేదీన నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల యొక్క కొంత భాగముల నుంచి ఒంగోలు జిల్లా ఆవిర్భవించిందని, అనంతరం డిసెంబర్ 5,1972వ తేదీన దేశభక్తుడు, ఆంధ్ర నాయకుడైన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ప్రకాశం జిల్లాగా నామకరణము చేయబడిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి పేరు మీదుగా జిల్లాకు ఈ పేరు పెట్టారాని, ఈ జిల్లాకు ప్రత్యేకమైన ప్రముఖ వ్యక్తులు, ప్రజా కళలు, సంప్రదాయాలు, గ్రానైట్, ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఈ 56 సంవత్సరాలలో ప్రకాశం జిల్లా అనేక అంశాలలో చాలా ప్రగతిని సాధించిందని, ప్రత్యేకించి నేరాలు దర్యాప్తు ,ఇతర అంశాలలో జిల్లాలలో ఒకటిగా ఉందని, రానున్న రోజులలో ఇంకా సమిష్టిగా పనిచేస్తూ జిల్లాను ముందు వరుసలో నిలబెడతామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఏపీ అశ్రత నేతలను వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణికి పరిచయం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 2)**

నెల్లూరు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి వారి కార్యాలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన ఏపీ అశ్రత జిల్లా నూతన కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి కలిశారు. నూతనంగా ఎన్నికైన అశ్రత జిల్లా అధ్యక్షులు కొత్తూరు శివ శంకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌టిఏ మహిళా అధ్యక్షురాలు నీరుకట్ట శ్రీలత, గోవర్ధన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో వైఎస్ఆర్టిఏ ను బలోపేతం చేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశగా పాటుపడాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి నూతన కమిటీ సభ్యులకు సూచించారు. పరిష్కారానికి నోచుకోని ఉపాధ్యాయుల సమస్యల విషయంలో మిగిలిన ఉపాధ్యాయ సంఘాలను కూడా కలుపుకొని యశ్రతబలమైన పోరాటాలు సాగించాలని ఆయన తెలిపారు.

# విజయవాడలో అలరించిన ప్రజా గాయకుడు

## నూకతోటి శరత్ బాబు ఆటపాట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)**

విజయవాడ జానపద గాయకుడు దామోదరం గణపతి ఆధ్వర్యంలో హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన జానపద సంగీత విభావరి కార్యక్రమంలో ప్రజా గాయకుడు నూకతోటి తోటి శరత్ బాబు, పివి రమణ, రాజేష్, తదితరులు ఆలపించిన అభ్యుదయ జానపద గీతాలు ప్రేక్షకులను తొలగించాయి. ఈ కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జనసేన మహిళా నాయకురాలు రాయపాటి అరుణ ముఖ్యఅతిథులుగా హాజరై కళాకారులను సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదరిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కళాకారులను నిర్వాకులు సత్కరించారు.





# మాజీ ఎమ్మెల్యే అన్నాను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉత్తమ్ కుమార్

## పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తా

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)**

మార్కాపురం నియోజకవర్గ వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియమించేందుకు సహకరించిన మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, అన్నా కృష్ణ



చైతన్యలను ఆదివారం యువనాయకుడు ఉత్తమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇరువురిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ బుదాల సతీష్,తర్లుపాడు మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు కాలూరి రమణ, తర్లుపాడు సర్పంచ్ ఎబినేజర్, పవన్, రత్నం, కిషోర్, ప్రసాద్, విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన పోలీసు ఉద్యోగులకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 2)**

పొదిలి పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఐదుగురు పోలీసు సిబ్బందిని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలు ఘనంగా సత్కరించారు. పొదిలి పరిధిలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉద్యోగులు పూర్ణచంద్రరావు, బాల మురళి, అమీర్ వలి, భరత్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రేణంగివరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

## శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైటల్ హెల్త్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, జె పంగులూరు, ఫిబ్రవరి 2)



జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా జె పంగులూరు మండలం రేణంగివరం గ్రామంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , వైటల్ హెల్త్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో రేణంగివరం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి సహాయ, సహకారాలతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు , కీళ్లవ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ రేణంగివరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ వైద్య శిబిరానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించిన బురెడ్డి ఓబుల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది పేషెంట్లకు ఉచితంగా బీపీ, షుగర్ ,ఈసీజీ పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే వైటల్ హెల్త్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం వలన మెరుగైన జీవన విధానాన్ని అవలంబించొచ్చని ఈ సందర్భంగా వైటల్ హెల్త్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులైన రాజేష్ , వందనని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ఈ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి, జాయ్ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రతినెల మొదటి గురువారం ఉచితంగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచిత ఓపి బిపి ,షుగర్, థైరాయిడ్, ఈసీజీ ,ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష ,పాదాల నరాల స్పర్శ పరీక్ష ,అలాగే గర్భిణీ స్త్రీలకు ఉచితంగా స్కానింగ్ కూడా చేయబడుతుంది అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్ ,జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ సౌమిత్ర పల్లవ్ , దంత వైద్య నిపుణులు డాక్టర్ సరయు రెడ్డి, డాక్టర్ సుమంత్,శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి ,అనిల్ ,శ్యామ్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదవటం మా కిష్టం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు ఈ రోజు చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి జాలాది మోహన్ ( ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యాయులు కవి, రచయిత, సోషల్ వర్కర్) పిల్లలకి మోటివేషన్ కథలు బోధించారు. వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మీరే రేపటి దేశ నేతలు అలాంటి విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణతో నడుచుకున్న ఎడల గొప్ప వ్యక్తులు కాగలరు. విద్య అనేది ప్రతి మనిషికి మొదటి మరియు ప్రధానమైన హక్కు. విద్య లేకుంటే మనం అసంపూర్ణం. జీవితాంతం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ దిశగా పని చేస్తూ ముందుకు సాగడానికి విద్య మనకు తోడ్పడుతుంది. ఇది మన జ్ఞానం, నైపుణ్యం మరియు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుంది. విద్య పరిపక్వతను తెస్తుంది. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు మంచి పునాదులు వేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయ సిబ్బంది యస్ అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 2)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి. ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు డి .కోటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడు గ్రంథాలయానికి అనుసంధాన మైనటువంటి చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రరీ యన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేయవద్దు

## ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు ఖాసీం సంగీత దర్శకత్వంలో పాడిన ప్రత్యేక గీతం రికార్డింగ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 2)

వర్ధమాన సంగీత దర్శకుడు ఖాసీం సంగీత దర్శకత్వంలో జయచంద్ర రచించిన తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేసే కొడుకులకు మేలుకొలుపుగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ప్రజా గాయకుడు నూక తోటి శరత్‌బాబు ఖాసీం రికార్డింగ్ స్టూడియోలో రికార్డ్ చేశారు. త్వరలో ఈ పాట రిలీజ్ కాబోతుందని సంగీత దర్శకులు ఖాసీం తెలిపారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులను బిడ్డలు నిరాదరణకు గురి చేస్తున్నారని నిర్ధాక్షణంగా అనాధాశ్రమాలకు పంపుతున్నారని ఇది అమానవీయ సంఘటనని అన్నారు. ఇటువంటి వాటిపై సమాజాన్ని మేల్కొల్పే విధంగా ఈ గీతం ఉంటుందని, ఈ పాట ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని వారిరువురూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి గీతాలను ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# 5న జరిగే వైసీపీ "ఫీజు పోరు" కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించిన మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మార్కాపురం నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ఆవిష్కరించారు.వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫీజుపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు కోరారు. ఈ సందర్భంగా అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారి భవిష్యత్తుని అంధకారమయం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5న ఫీజు పోరు కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఈ నిరసన పోరును నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు ఉత్తంకుమార్, కొండయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మొరాయించిన లిఫ్టు

## భక్తులను కాపాడిన ఆర్పీఎఫ్ సిబ్బంది

## ఆర్పీఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన భక్తులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 2)

తిరుపతి దైవ దర్శనానికి వెళ్లి మార్కాపురం రైల్వే స్టేషన్ తెల్లవారుజామున 4.15 నిమిషాలకు ట్రైన్ దిగి రైల్వే స్టేషన్లో ఉన్న లిఫ్ట్ ఎక్కడంతో ఎక్కువ మంది లిఫ్టులో ఉండటంతో అధిక లోడు కారణంగా



లిఫ్ట్ మొరాయించింది. లిఫ్ట్‌లో ఉన్న 14 మంది భక్తులు మూడు గంటల పాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న ఆర్పీఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో తీవ్రంగా శ్రమించి 7 గంటల సమయానికి భక్తులను లిఫ్ట్ పై నుంచి బయటకు తీయగలిగారు. భక్తుల కోసం తీవ్రంగా శ్రమించి వారి ప్రాణాలను కాపాడిన ఆర్‌పిఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన బిటి రోడ్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన

**రూ.3.20 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి**

**సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్న సిఎం**

**ప్రభుత్వం చేపట్టే అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు**

**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 2)

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో ఎవరు చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో పరుగులు పెట్టిస్తున్నారంటూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

కందుకూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఓ.వి రోడ్డు మాల్యాద్రి కాలనీ వద్ద నుండి మహాదేవపురం గ్రామం వరకు 120 లక్షల రూపాయలతో నిర్మించే బి.టి రోడ్డుకు, పలుకూరు అడ్డ రోడ్డు వద్ద నుండి పలుకూరు గ్రామం వరకు 200 లక్షల రూపాయలతో నిర్మించే బి.టి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు తదితర మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలకే ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాబోయే రోజులలో కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్లు నిర్మాణమునకు కృషి చేస్తానని తెలియజేశారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, చిట్టా హరికృష్ణ, అల్లం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీనివాసరావు, చెంబేటి వీరాంజనేయులు చెంబేటి హరిబాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు..





